RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 298 పేజీలు - 08 శనివారం 20 సెప్టెంబర్ 2025

## రేవంత్‌ని టార్గెట్ చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

### మళ్లీ సీఎంపై సంచలన వ్యాఖ్యలు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు19:** కాంగ్రెస్‌లో కొందరు నాయకుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమ ఒటుంది. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్ కొన్నిరోజులుగా తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా స్థానిక సమస్యల పరిష్కారంపై రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ.. రేవంత్ రెడ్డికి చురకలంటించారు. అసెంబ్లీ నియోజక వర్గంలోని స్థానిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలంటూ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి చేసిన సూచనను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయం కూడా ఇదే అని నేను భావిస్తున్నాను. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఉపయోగపడతాయి. సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, స్థానిక సమస్యల పరిష్కారానికి అవసరమైన మేరకు నిధులు కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అన్న వాస్తవాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి వ్యవహరించాలి అని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు.

# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

- కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు
- ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌దే తుది నిర్ణయం
- కేసిఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలకు కవిత బలి
- కాళేశ్వరంపై సిబిఐ విచారణలో కిషన్ రెడ్డి మోకాలడ్డు
- మీడియాతో చిట్‌చాట్‌లో సింఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- సింఎంతో భేటీ అయిన న్యూజెర్సీ గవర్నర్





**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు . కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్ఎస్‌కే వెళ్తున్నాయని మిగతా2లో...

# సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం

- భూగర్భ జలాలు పెంచుకోవాల్సి ఉంది
- డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి
- ఉమ్మడి ఎపిలో అధికా ప్రాజెక్టులు తానే ప్రారంభించా...
- నల్లగొండ ఫ్లోరైడ్ నిర్మూలనకు శ్రీశైలం నీటిని తరలించా..
- నదుల అనుసంధానానికి తాము సిద్ధంగా ఉన్నాం
- నీటి పారుదల ప్రాజెక్టులపై సిఎం చంద్రబాబు ప్రకటన



**తొలి అక్షరం/అమరావతి, సెప్టెంబర్ 19:** నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు- తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవలం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. ఆంధప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు మిగతా2లో...

## మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు



### అభివృద్ధి అంటే బీఆర్ఎస్ :మాజీ మంత్రి కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు19:** అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం మిగతా2లో...

## ఏపీ లికర్ స్కాం కేసులో రూ.38 లక్షలు స్వాధీనం

### ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడి




## అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు



### మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

**తొలి అక్షరం/అమరావతి, సెప్టెంబర్ 19:** ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల మిగతా2లో...

## చిక్కుల్లో రాహుల్‌గాంధీ

### ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు






## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

### - సీబీఐకి అప్పగించాలని ఆలోచన

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు19:** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు మిగతా2లో...



## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్: తీన్మార్ మల్లన్న

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు19:** కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా బిసిలను మోసం చేసిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న విమర్శించారు. హన్మకొండలోని హరిత కాకతీయలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులో పక్కా మోసం కనిపిస్తున్నదని పేర్కొన్నారు. ప్రతియేటా రూ.20 వేల కోట్ల పేరు చెప్పి తొలి బడ్జెట్‌లో రూ.9,200 కోట్లు పెట్టి రూ.2,100 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. తొలి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు పది అంశాలతో డిక్లరేషన్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌ను జాతిపిత చేయాలని, కొండా లక్ష్మణ్ బాపూజీకి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగతా2లో...

# నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం



### వచ్చే మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలి అధికారులతో మంత్రి పొన్నం టెలీకాన్ఫరెన్స్

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు19:** నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు.. తీసుకుంటున్న చర్యలపై జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్, జిల్లా రెవెన్యూ, విద్యుత్, హెల్త్ వివిధ విభాగాల అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలో గత మూడు రోజులుగా పలు ప్రాంతాల్లో తక్కువ సమయంలో ఎక్కువ వర్షం కురుస్తుండటం వల్ల ప్రజల ఇబ్బందులు పడుతుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మిగతా2లో...



## తుమ్మడిహట్టిపై హరీష్ అబద్ధాలు

### అంచనాలే వయకుండానే బడ్జెట్ లెక్కలా

### అతి తెలివితేటలు వద్దని ఉత్తమ్ ఎద్దేవా

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు19:** తుమ్మడిహట్టి బ్యారేజ్, చేవెళ్ల-ప్రాణహిత బ్యారేజ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,. అయితే ఇప్పటి వరకు అంచనాలపై ఎలాంటి లెక్కలు సిద్ధం చేయలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై అబద్ధపు లెక్కలు కట్టిన హరీష్ రవు తీరుపై మంత్రి మండిపడ్డారు. మిగతా2లో...

# ఏపీ లికర్ స్కాం కేసులో రూ.38 లక్షలు స్వాధీనం

**• ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడి**

**తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 19:** ఏపీ మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసు దర్యాప్తులో భాగంగా గురువారం దేశవ్యాప్తంగా 20 ప్రదేశాల్లో నిర్వహించిన సోదాల వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) శుక్రవారం వెల్లడించింది. ఏపీతోపాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తంజావూరు, సూరత్, రాయ్‌పూర్, ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో జరిపిన సోదాల్లో రూ.38 లక్షలతోపాటు బోగస్ ఇన్వాయిస్, రవాణా చలాన్లు, నిందితుల చాటింగ్ రికార్డులు స్వాధీనం చేసుకున్నట్టు వివరించింది. దుబాయ్‌లో తలదాచుకున్న ట్టు అనుమానిస్తున్న నిందితుల కీలక ఆధారాలు దొరికాయని తెలిపింది.

# అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

(మొదటి పేజీ తరువాయి)

ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం. గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూత్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు. ఏపీ, కర్నాటక సరిహద్దుల మధ్య వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అక్రమంగా వేలాది టన్నులు ఇనుప ఖనిజాన్ని తవ్వి ఎగుమతి చేశారు గాలి బ్రదర్స్. ఈ క్రమంలో గాలి బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గతంలో ఏపీ ప్రభుత్వం పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై గత 15 ఏళ్లుగా సుప్రీంలో విచారణ కొనసాగుతోంది.

# చిక్కుల్లో రాహుల్‌గాంధీ

**• ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. కర్ణాటకలోని ఆలంద్, మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌లో ఓట్లు ఎలా చోరీకి గురవుతున్నాయో వివరిస్తూ ఓ ఫోన్ నంబర్‌ను రాహుల్ ప్రదర్శించారు. అది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తి ఫోన్ నంబర్. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత ఆ నంబర్‌కు ఫోన్ కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై అంజనీ మిశ్రా అసహనం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత దేశం నలుమూలల నుంచి నిరంతరాయంగా కాల్స్ వస్తున్నట్లు చెప్పారు. ఆ ఫోన్ నంబర్‌ను తాను 15 ఏళ్లుగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు ఓటరు తొలగింపుకు సంబంధించి తాను ఎలాంటి దరఖాస్తు చేయలేదని వివరించారు. ప్రెస్ బ్రీఫింగ్‌లో రాహుల్ తన నంబర్‌ను ప్రస్తావించడం చూసి షాక్ అయినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు అంజనీ మిశ్రా మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.


# ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. దాంతో తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 13 నెలల విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అప్పగించింది. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగిస్తూ.. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్: తీన్మార్ మల్లన్న

(మొదటి పేజీ తరువాయి)



బిసిలకు ప్రతియేటా లక్ష కోట్ల బడ్జెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూమిలేని 18 లక్షల బిసి కుటుంబాల్లో ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అగ్రవర్ణ పేదలకు ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పారు. సచార్ నివేదిక ఆధారంగా మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల్లో జనాభా దామాషా ప్రకారం అందరికీ ఫలాలు అందిస్తామని అన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు. స్థానికత గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య, వైద్యం అందించడం తమ విధానమని పేర్కొన్నారు. దీనికోసం మేధావులు, నిపుణులతో కమిటీ వేసి చర్చిస్తామని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలతో పాటు అగ్రవర్ణ పేదల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ బిసిలకు అన్యాయం చేశాయని మండిపడ్డారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదం రజనీ కుమార్, సూర్యారావు పాల్గొన్నారు.

# సమర్థ నీటి నిర్వహణతో కరువును పారద్రోలుతాం

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ- ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు. ఉపాధి లేక పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లేవారు అని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు శ్రీశైలం జలాలు అందించామని తెలిపారు. నల్గొండకు లిఫ్ట్ ద్వారా ఎడమ కాలువ నీళ్లిచ్చామన్నారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని వాజ్‌పేయికి సూచించానని తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో ముందుకు సాగలేదన్నారు. నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి సూచించానని తెలిపారు. నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారన్నారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని తెలిపారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసంధానం చేపడతామన్నారు. నదుల అనుసంధానం బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 2020 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చెడ గొట్టిందన్నారు. ఇది నా పూర్వ జన్మసుకృతం.. మొత్తం 40 నదులు, 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు- ఉన్నాయి. నదులు అనుసంధానించి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. 2014-19 కాలంలో నీటిపారుదలకు రూ. 68,417 కోట్లు- ఖర్చు చేశామన్నారు. వైసీపీ పాలనలో రూ. 28,376 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారు. ఈ ఏడాది నీటిపారుదలకు రూ. 12,454 కోట్లు- ఖర్చు చేశాం. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ. 70 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయన్నారు. ఏ పని చేసినా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చేస్తుంది. మాకు నీళ్లు కావాలి అని ప్రకాశం జిల్లా వాళ్ళు చాలా సందర్భాల్లో అడిగారు. వెలిగొండ కు నీళ్లు ఇచ్చామని వైసిపి అబద్ధాలు చెప్పింది. 2059 కోట్ల ఖర్చు తో వచ్చే జులైకు ప్రకాశంలో కనిగిరి.. మార్కాపురం.. ఎర్రగొండపాలెం..కు నీళ్లు ఇచ్చే ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ కాలంలో ప్రాజెక్ట్ లకు గ్రీజ్ కూడా పెట్టలేదు.. శ్రీశైలం ప్రాజెక్టు కు 204 కోట్ల తో టెండర్ల కు ఆహ్వానం.. వైసిపి పార్టీ కి సాగునీటి పై సరి అయిన విధానం లేదని సె-టైర్లు వేసిన ముఖ్యమంత్రి... అసెంబ్లీ హాలులో గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టు ల పై మాజీ ముఖ్యమంత్రి తోపాటు-, మంత్రులు మాట్లాడిన వీడియోలను అసెంబ్లీలో ప్రదర్శించిన ముఖ్యమంత్రి... కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు... సంకల్పబలం గట్టిగా ఉంది కాబట్టి పులివెందులకు సైతం నీటిని ఇచ్చాం అని చెప్పారు. దీని ద్వారా 40 టీ-ఎంసీల నీళ్లు తరలించగల్గుతున్నాం. హంద్రీనీవా మార్గంలో 6 రిజర్వాయర్లు పూర్తి చేశాం. తుంగభద్ర ప్రాజెక్టులో దెబ్బతిన్న 33 గేట్ల మరమ్మతులు చేశాం. శ్రీశైలం స్పిల్‌వే రక్షణకు రూ. 204 కోట్లతో -టెండర్లు పిలిచాం. త్వరలో పూర్తిచేస్తాం. సోమశిల ప్రాజెక్టు మరమ్మతులు వచ్చే సీజన్‌కల్లా పూర్తి చేస్తాం. గత పాలనలో చిత్తూరు జిల్లాలో ఫ్రీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు చేపట్టారు. వైకాపా వర్గీయుల కోసం రూ. 2,144 కోట్లతో ప్రాజెక్టు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించడంతో ఎన్‌జీటీ- సుప్రీం కోర్టుకు వెళ్లింది. పనులు నిలిపివేయించిన కోర్టు.. రూ. 100 కోట్లు- ఫైన్ వేసి, రూ. 25 కోట్లు- కట్టాలని చెప్పింది. వైకాపా నేతలు చేసిన తప్పులకు ప్రభుత్వం రూ. 25 కోట్లు- జరిమానా కట్టింది‘ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీ-ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. 'ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014-19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి. మర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ- అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ-, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు- న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ ఎందుకు పోదని నిలదీశారు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోవడం లేదని మండిపడ్డారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్టు అవుతుందని సూచించారు. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారని గుర్తుచేశారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేమని ఎద్దేవా చేశారు. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు. కసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోడీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫేయిల్ అయిండని పార్టీ నుంచి వెళ్లగొట్టారు. ఆ విషయాన్ని రేవంత్ గమనించాలని కేటీఆర్ సూచించారు.

# తుమ్మడిహట్టిపై హరీష్ అబద్దాలు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ తీవ్రంగా స్పందించారు. తుమ్మడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి రూ. 35 వేల కోట్లు ఖర్చు అవుతుందని, 4.47 లక్షల ఎకరాలకు ఆయ కట్టు అందుతుందని హరీష్ రావు చేసిన ప్రకటన అసత్యమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితిలో హరీష్ రావు అంచనాలు ఎలా చెబుతారు? ఇది ఆయన అతితెలివి తేటలకు అద్దం పడుతున్నట్లే అని ఉత్తమ్ అన్నారు. హరీష్ రావు చేస్తున్న 35 వేల కోట్ల వ్యయం, 4.47 లక్షల ఎకరాల ఆయకట్టు- ప్రకటనలు అవాస్తవమని, ఇవి పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యంతోనే చేస్తున్నారని ఆరోపించారు. కానీ హరీష్ రావు లాంటి నేతలు అసత్య ప్రచారం చేయడం తగదు. తెలం గాణ సమాజం ఇలాంటి వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి‘ అని మం త్రి హెచ్చరించారు. తన ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందని, ముఖ్యంగా రైతు సంక్షేమం పట్ల కట్టు-బడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని ఆయన తెలిపారు.

# నగరంలో కురుస్తున్న వర్షాలతో అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే మూడు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు విధుల్లో ఉండాలని ఆదేశలు జారీ చేశారు. లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందుల గురించి పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించాలని ఆదేశించడం జరిగింది . ప్రజలు పిర్యాదు చేసే టోల్ ఫ్రీ నెంబర్‌లను.. టీ-వీలు, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలిసేలా చేయాలని కోరారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించడం జరిగింది. రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద వాహనదారులు జాగ్రత్తగా వెళ్లేలా అక్కడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు- చేయాలని తెలపారు. భారీ వర్షం కురిసినప్పుడు వరద నీరు పోవడానికి మ్యాన్ హోల్‌లు ఉండేలా చూసుకోవాలని.. ప్రమాదాలు జరగకుండా అక్కడ జిహెచ్ఎంసి సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. విద్యుత్ స్తంభాల, విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ మొబైల్ మెసేజ్‌ల రూపంలో సందేశాలు పంపాలని ఆదేశించారు. తీవ్రత అధికంగా ఉన్నప్పుడు అత్యవసరం అయితేనే బయటకు రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని అధికారులకు సూచించి, తాగునీటి సరఫరా అయ్యే సమయంలో కచ్చితంగా మంచి నీటి నాణ్యతను పరీక్షించాలని పేర్కొన్నారు.

# జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25నుండి 28 వరకు బాలికల కబడ్డీ విజయవంతం చేయాలి



**తొలి అక్షరం/నరసింహులపేట సెప్టెంబర్ 19:** మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా సబ్ జూనియర్స్ బాలబాలికల ఎంపికలను తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25వ తేదీ నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముక్పల్ మండలంలో జరగబోయే 35వ సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలకు మహబూబాబాద్ జిల్లా సబ్ జూనియర్స్ బాల బాలికల సెలక్షన్స్ ఈ నెల 21/09/2025 తేదీన అంటే ఆదివారం ఉదయం నర్సింహులపేట" మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గాడిపెల్లి సతీష్ గౌడ్ మరియు ప్రధాన కార్యదర్శి తోట సురేష్ అన్నారు అనంతరం మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ సెలక్షన్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు బాలబాలికలు 55 కేజీల లోపు బరువు కలిగి మరియు 16 సంవత్సరాల లోపు ఉన్న వారు మాత్రమే అర్హులు .(31-11-2009) పూర్తి వివరాలు కోరుకు ఫోన్ నెంబర్( 9885313881) రిఫరీ శరత్ కబడ్డీ సంప్రదించవలసిందిగా కోరుతున్నాము. క్రీడాకారులు ఆధార్ కార్డ్ మరియు పదవ తరగతి మెమో జిరాక్స్ కాపీలు తమ వెంట తప్పనిసరిగా తీసుకోవచ్చుకోగలరు.తెలిపారు ఈ కార్యక్రమంలో. తదితరులు పాల్గొన్నారు

# జయపురం గ్రామంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం

**ఏఈ పాండు**



**తొలి అక్షరం/నరసింహులపేట సెప్టెంబర్ 19:** నరసింహుల పేట మండల కేంద్రంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం మండలంలోనిజయపురం గ్రామంలో నిర్వహించడం జరిగినట్లు నరసింహుల పేట ఏ ఈ పాండు తెలిపారు అనంతరం శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన అలాగే ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరు మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని విద్యుత్ శాఖ వారు రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని రైతులను కోరారు కార్యక్రమంలో లైన్మెన్ చలమయ్య మరియు సిబ్బంది తో పాటు రైతులు పాల్గొన్నారు

# మహిళా ఆరోగ్యమే ఆ కుటుంబం బలం

**- వైద్యాధికారి డాక్టర్ కవిత!**




**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 19:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి . నరసింహుల పేట ఉదయము 9:30 గంటలకు " స్వస్త్ నారి సాశక్తి పరివార్ అభియాన్" క్రొత్త ప్రోగ్రాం క్యాంపు రెండు మండలాలలోని మహిళలలో సంభవించే స్త్రీ గర్భకోశ వ్యాధులు ,గైనిక్.వివిధ రకాల వ్యాధుల సమస్యలతో బాధపడే మహిళలకు ప్రత్యేక గైనకాలజిస్ట్ డాక్టర్ పార్వతి పరీక్షలు చేసి మందులు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి GGH మహబూబాబాద్ మరియు ఉన్నతమైన శస్త్ర చికిత్సల కొరకు రిఫర్ చేయబడునని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత తెలిపారు కేంద్ర మరియు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ఈ ప్రత్యేక మహిళా ఆరోగ్య వైద్య శిబిరాన్ని రెండు మండలాలలోని ప్రతి ఒక్క మహిళ ఆధార్ కార్డు తో వచ్చి పరీక్ష చేయించుకొని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈ ప్రత్యేక మహిళా ఆరోగ్య వైద్య శిబిరాన్ని వినియోగించుకొనీ విజయవంతం చేయాలని ఆమె కోరారు...

# ఎస్బిఐ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

**- బ్యాంకు మేనేజర్ మహేష్**





**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 19:** మహబూబాబాద్ జిల్లా లోని సి ఎఫ్ ఎల్ నర్సింహుల పేట ఎస్బిఐ నర్సింహుల పేట వారి ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్బిఐ మేనేజర్ మహేష్ హాజరై మహాత్మ గాంధీ స్వాతంత్రతతో పాటు పరిశుభ్రమైన అభివృద్ధి చెందిన భారతదేశన్ని కలగన్నా మహాత్మా గాంధీ భారతమాతకు స్వాతంత్రం అందించారు ఇప్పుడు భరతమాతకు సేవ చేయడం మన కర్తవ్యం దేశాన్ని శుభ్రంగా ఉంచడం ద్వారా నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను నేను ఎల్లప్పుడూ పరిశుభ్రత పట్ల కట్టుబడి ఉంటాను దీనికి సమయాన్ని కేటాయిస్తాను ప్రతి సంవత్సరం 100 గంటలు అంటే వారానికి రెండు గంటలు పరిశుభ్రత కార్యక్రమాల కోసం స్వచ్ఛందంగా కేటాయిస్తాను అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ పూర్ణచందర్ . సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ శ్రీను,పాషా, జ్యోతిష్,శివ మరియు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్స్ గ్రామ ప్రజలు గ్రామ సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పడమటి గూడెంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం



**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 19:** డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ కృషితో తొమ్మిది మంది బాధితులకు చెక్కుల పంపిణీ చేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీమండలంలోని పడమటీ గూడెం గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసి ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య యాదవ్ శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని, ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో పేద ప్రజల వద్దకు వెళ్లి చెక్కులు ఇవ్వడమే లక్ష్యమని ప్రతి వర్గాన్ని ప్రయాపాలన అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారు తెలిపారు. డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ కృషితో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని గత పది సంవత్సరాలుగా లేని అభివృద్ధి అంతర్గత సిసి రోడ్లు పాఠశాల నిధులు ఐమాక్స్ వీధి దీపాలు కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయడంతో గ్రామాన్ని అభివృద్ధి దేశంలో నడిపిస్తున్నామని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని వారి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తల కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి పాపిరెడ్డి ప్రతాపరెడ్డి సురేష్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మహబూబ్ బాషా ఊరు మోడ్ల రమేష్ రెడ్డి రాములు శ్రీశైలం సందీప్ రెడ్డి డాక్టర్ వెంకన్న ఉపేందర్ గౌడ్ మధు గౌడ్ మురళి గౌడ్ సతీష్ గౌడ్ నాగరాజు వెంకన్న హెచ్ యాకయ్య హెచ్ ఎంకన్న కొమురయ్య యాదవ్ మల్లయ్య యాదవ్ అశోక్ యాదవ్ యాకన్న యాదవ్ మధు శ్యామ్ గౌడ్ వీరయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నేతలు గ్రామస్థులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ జై భీమ్‌లు

**● తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ● 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి ● మాంకాల యాదగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ పుల్ల మల్లయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి**



**తొలి అక్షరం/గణపురం, సెప్టెంబర్ 19:** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువ సంఘం (1033/77) యొక్క కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో మండల అద్యక్షులు శనిగరపు రాజేందర్ అధ్వర్యంలో శుక్రవారం స్తానిక అంబేద్కర్ భవనం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యొక్క 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ( వరంగల్, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్) పరిధిలో ఈనెల 21వ తేదీన హనుమకొండ లో జరిగే ఆవిర్భావ దినోత్సవానికి ఆయా జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర శాఖ ప్రతినిధులు హాజరై విజయ విజయవంతం చేయాలని, ఆయా శాఖలో అనేక ఉత్తమ సేవలు అందించిన సభ్యులకు సన్మానం, ప్రతిభ పురస్కారాలు ఉంటాయి, కావున ఆయా జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు తగిన సమాచారం అందించాలని, అన్ని గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు, మండల శాఖల,జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు, నీలిరంగు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం 1033/77 రిజిస్ట్రేషన్ నెంబర్ గల జెండా ఆవిష్కరణ చేసుకొని, హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఇన్చార్జ్ అరకొండ రాజయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు తిక్క సంపత్, కల్లు గీతా కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ మాజి మండల అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్, డీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు కండే రవి, మండల కాంగ్రెస్ పార్టి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఎలుకపై రమేష్,మైనారిటీ సెల్ జిల్లా నాయకులు ఎం డి సైదులు, ఇంజపెల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు దూదపాక పున్నాంలు పాల్గొన్నారుకుమ్మరి రవి,షణిగారపు ఆనందం,ఆలూరి మొగిలి, దూడపాక పైడయ్య,ఆలూరి సుధాకర్,మూల రఘు,ఎలుకపల్లి నవీన్,అక్కాపాక సుమన్,బోనాల రవి, చిలువేరి దయాకర్,పామర్ల సంపత్,అరపాక రాజేష్ లు పాల్గోన్నారు.

# చేనేత ఋణ మాఫీపై ముఖ్యమంత్రికి లేఖ

**తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 మాసాలు గడుస్తున్నప్పటికీ చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఏ మాత్రం కృషి జరుగలేదని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ అన్నారు.శు క్రవారం రోజు పత్రికలకు పలు చేనేత కార్మికుల సమస్యల మీద ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ విడుదల చేశారు. చేనేత కార్మికుల వ్యక్తిగత ఋణాలు మాఫీ చేస్తామని ప్రకటన చేసి సంవత్సర కాలం గడిచిన కూడా నేటికి అమలుకు నోచుకోకపోవడం బాధాకరం. కేవలం 33 కోట్లు మాఫీ చేయడానికి ఇంత సమయం అవసరమా అని అన్నారు.చేనేత కార్మికులను మభ్య పెడుతున్నారని ఆరోపించారు.వేల కోట్ల రైతు రుణాలను ఒక్క కలం పోటుతో రద్దు చేసి చేనేత కార్మికుల విషయంలో పక్షపాత ధోరణితో ప్రభుత్వం వ్యవరిస్తోందని అన్నారు.నేతన్న భరోసాకు దరఖాస్తులు స్వీకరించి ఆరు నెలలు గడుస్తున్న దానిపై నేటికీ స్పష్టత లేదని అన్నారు.చేనేత పరిశ్రమ అన్న, చేనేత కార్మికులు అన్న ఇంత చులకన భావంతో ఉంటే మీ ప్రభుత్వం పట్ల మా విధానం కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో చూపిస్తామని తెలియ చేశారు.గత ప్రభుత్వ హయాంలో అనేక విధాలుగా చేనేత కార్మికులు ఇబ్బంది పడ్డారు.చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు లేక సంఘాల పరిస్థితి అగమ్య గోచరంగా తయారు అయ్యిందని ప్రభుత్వం ఏర్పడగానే మీ దృష్టికి తెస్తే త్వరలోనే ఎన్నికలు జరిపించి పూర్వ వైభవం తీసుకు వస్తామని చెప్పి 20 మాసాలు గడుస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. పత్రికా ముఖంగా ముఖ్యమంత్రికి విన్నవిస్తున్నా.. మీరు చేనేతపై వెంటనే దృష్టి సారించి సహకార సంఘాలలో జియో టాగ్ నెంబర్ ఉన్న వారిని పునఃవిచారణతో చేనేత జౌళి శాఖ అధికారులు వేధిస్తున్నారని వారు వచ్చిన సమయానికి మగ్గం నేసే వ్యక్తి లేకపోతే జియో టాగ్ నెంబర్ రద్దు చేస్తున్నారన్నారు. ఈ దశాబ్ద కాలంలో తెలంగాణలో చేనేత ప్రగతి ఎంత? ఒకసారి ఆత్మ పరిశీలన చేయాలని అన్నారు.వెంటనే ఋణ మాఫీ చేసి చేనేత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రిని కోరుతూ... లేని పక్షంలో చేనేత కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

# బూత్ అధ్యక్షునిగా సంఘపాక రాజమల్లు నియామకం

**నియమించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామంలో శుక్రవారం రోజున భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ తుక్కాపురం బూత్ అధ్యక్షునిగా సంఘపాక రాజమల్లు,బూత్ కార్యదర్శిగా జగదీష్ ముదిరాజ్, లాభార్ధి ప్రముఖ్ నెమ్మాని మధు, మన్ కి బాత్ ప్రముఖ మల్లెల వెంకన్న, వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ ఏ మల్లేష్,పోలింగ్ ఏజెంట్స్ ఏం నరేష్,ఆర్ గిరిబాబు,సభ్యులుగా అఖిల్, సతీష్ ,వెంకన్న, నరసింహాచారి, స్వామిని నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రేగటి మచ్చగిరి, బండారు సాయి,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ యూత్ గ్రామ అధ్యక్షుల్నీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ గ్రామ అధ్యక్షులు కౌకుంట్ల మల్లారెడ్డిని శుక్రవారం రోజున సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మల్లారెడ్డికి ధైర్యంగా ఉండాలని సూచించారు.

# యాదగిరిగుట్ట పట్టణంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్వీఎన్ పాఠశాలలో నిర్వహించిన బంగారు బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య నివాసంలో సంప్రదాయంగా బొట్టు పెట్టి ఘనంగా వేడుకలకు స్వాగతం పలికారు.అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. తర్వాత విద్యార్థులతో కలసి బతుకమ్మ ఆడారు.



## బొల్లపల్లిలో మెగా క్యాంపు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్పెషలిస్ట్ డాక్టర్లచే మెగా క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కంటి, ముక్కు చెవి గొంతు, చర్మవ్యాధి మరియు మానసిక వైద్యులచే పరీక్షలు చేయించి ఉచిత మందులను అందించారు. అదేవిధంగా వైద్య శిబిరానికి హాజరైన వారికి పరీక్షలు చేసి తగిన సూచనలు చేశారు. బొల్లెపల్లి ఆరోగ్య కేంద్రంలో 135 మందికి స్త్రీలను చెక్‌అప్ చేసి 110 మంది స్త్రీలకు పరీక్షలు చేసి వారికి మందులు పంపిణీ చేశారు. మహిళా ఆరోగ్యం శక్తివంతమైన కుటుంబం అని ఈ సందర్భంగా డాక్టర్లు అన్నారు. ఈకార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ డాక్టర్ వాసు దేవానంద్, ముక్కు చెవి గొంతు డాక్టర్ సౌజన్య, సైకియాట్రిస్ట్ డాక్టర్ సాగరిక, డాక్టర్ కౌశిక్ డెర్మటాలజిస్ట్, డాక్టర్లు మరియు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది అందరూ పాల్గొని శిబిరానికి హాజరైన మహిళలకు పెద్ద ఎత్తున వైద్య పరీక్షలు చేసి మందులు అందించడంతోపాటు తగిన సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యామిని శృతి పర్యవేక్షించారు.

## డైరెక్టర్‌గా నామినేషన్ దాఖలు చేసిన సుదగాని విజయ శ్రీనివాస్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం శుక్రవారం రోజున నల్గొండ - రంగారెడ్డి మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి బలపర్చగా డైరెక్టర్గా సుదగాని విజయ శ్రీనివాస్ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. మోటకొండూర్ మండల మాజీ ఎంపీపీ పైళ్ల ఇందిర సత్యనారాయణ రెడ్డి, కాటేపల్లి గ్రామ సర్పంచ్ మంత్రి రాజు, మాజీ ఎంపీటీసీ ఏనుగు నాగిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కానుగుంటి కొమరయ్య, యూత్ అధ్యక్షుడు వడ్లకొండ సాయికిరణ్ గౌడ్, కానుగుంటి సోములు, సుధాగాని రమేష్ గౌడ్, బండ అయిలయ్య, మంత్రి దేవులు, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల హక్కుల కోసం గళమెత్తిన డా. బూర నర్సయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** హైదరాబాద్‌లో ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావుని మర్యాదపూర్వకంగా కలిసి, కల్లు గీత కార్మికులకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు గురించి విజ్ఞప్తి చేశాను. 20 నెలలు గడిచినా కార్మికులు నిరీక్షణలోనే ఉన్నారు. హామీలు నెరవేర్చకపోవడం సమాజానికి అన్యాయం. ప్రధాన డిమాండ్లు: మద్యం దుకాణాల రిజర్వేషన్ పెంచి గీత సొసైటీలకే కేటాయించాలి. కల్లు గీత వారికి రాష్ట్ర సొసైటీ (Toddy Tappers) వెంటనే ఏర్పాటు చేయాలి. ఎక్స్‌గ్రేషియా బకాయిలను చెల్లించి, మొత్తాన్ని రూ,, లు 10 లక్షలకు పెంచాలి. తాటి సాగును ఉద్యాన శాఖ పరిధిలోకి తీసుకువచ్చి జాతీయ సబ్సిడీలు కల్పించాలి. ఐసిఎఆర్ ఆమోదించిన పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసి, తాటి హైబ్రిడ్ రకాలపై పరిశోధన చేపట్టాలి. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటును పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## బాలరాజును పరామర్శించిన సిపిఎం నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్19:** సిపిఐ ఎం పార్టీ మండల కమిటీ సభ్యులు, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బావండ్లపల్లి బాలరాజును పరామర్శించిన సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జిల్లెల్ల పెంటయ్య, నాయకులు కూరెళ్ళ నరసింహాచారి ఉన్నారు.

## యువతతో పెట్టుకుంటే మనుగడ ఉండదు


**● మల్లపురం తాజామాజీ ఉప సర్పంచ్ పల్లెపాటి మాధవులు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో మల్లాపురం గ్రామ తాజామాజీ ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో సరూర్ నగర్ లో యూత్ డిక్లరేషన్ క్రింద ఇచ్చిన హామీ రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు మరియు యువతకు 4 లక్షల వరకు బ్యాంక్ రుణాలు ఇస్తామని చెప్పి యువతతో ఓట్లు వేయించుకొని రెండు సంవత్సరాలు గడుస్తున్నా యువతకు ఎలాంటి రుణాలు ఇవ్వకుండా మరియు ఉద్యోగ కల్పనకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండా కాలయాపన చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. ఈ నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించే బాధ్యత ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది అని కాలయాపన చేస్తే రాబోయే రోజులలో యువత పక్షాన బీఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు గౌడ శ్రీశైలం, కర్రె చంద్రశేఖర్, కారింగుల కిష్టయ్య, ఇండ్ల ప్రసాద్, మోటే శేఖర్, ఓరిగంటి శ్రీధర్ ఆచారి, పల్లెపాటి నాగరాజు, కొండం శ్రీకాంత్, కోమారాజు భరత్, కర్రె చింటూ, కర్రె లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## దిలావర్పూర్ గ్రామ సర్పంచ్ బరిలో దళిత యువనేత ముడుగుల శ్రీకాంత్..?

**● బరిలో ఉండడం పక్క అంటూ వాట్సప్‌లో వైరల్ అవుతున్న ముడుగుల శ్రీకాంత్ స్టేటస్ ● దిలావర్పూర్ గ్రామానికి ఎస్‌సి రిజర్వేషన్ ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ముడుగుల శ్రీకాంత్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం దిలావర్పూర్ గ్రామంలో దళిత బహుజన యువ నాయకులు మడుగుల శ్రీకాంత్ రాబోయే సర్పంచ్ ఎన్నికలలో బరిలో పోటీ చేసే ఆలోచన ఉన్నట్లుగా తెలుస్తుంది. ఇప్పటికై ముడుగుల శ్రీకాంత్ సోషల్ మీడియాలో వారి వాట్సాప్ స్టేటస్లో సర్పంచ్గా పోటీ చేస్తున్న సహకరించాలని పోస్టులు పెట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా దళిత యువ నేత ముడుగుల శ్రీకాంత్ మీడియా తో మాట్లాడుతూ దిలావర్పూర్ ఎస్సీ సి రిజర్వేషన్ రాలేదని గత 10 ఏండ్లు నుంచి జనరల్ రిజర్వేషన్లో ఉండటం వలన దళితులకు పోటీ చేసే అవకాశం లేకుండా పోయిందని ఈసారైనా ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని ఎంతో రాజకీయ చైతన్యం కలిగిన దిలావర్పూర్ గ్రామానికి దళితున్ని సర్పంచిగా పనిచేసే అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా తడి పొడి చెత్త నిర్వహణ ప్లాస్టిక్ పై జిపఉపా విద్యార్థులకు వ్యాసరచన పోటీ






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి మరియు మండల పంచాయతీ అధికారి జె. పద్మావతి పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులకు స్వచ్ఛత హిసేవ అంశంపై తడి, పొడి చెత్త వ్యర్థాల నిర్వహణ ప్లాస్టిక్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. మొదటి ద్వితీయ బహుమతులను విద్యార్థులకు అందజేయడం జరిగింది. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే.మచ్చేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రం సురేష్, కరోబార్ స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వెంకట్ నర్సయ్య, షేమీమ్, సమీరా నాగమల్లు, శంకర్, విజయ్ కుమార్ రెడ్డి, త్యాగరాజా చారి, శేఖర్, విజయ, మధ్యాహ్న భోజన సిబ్బంది మున్ని, పద్మ ఉన్నారు.

## గుండాల ఎంపిడిఓ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**సన్మానించిన ఎంపిడిఓ దేవేందర్ రావు,ఎంఈఓ అగ్గి రాములు**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం శుక్రవారం రోజున ఎంపీడీఓ కార్యాలయంలో గుండాల మండల ఉత్తమ ఉపాధ్యాయులల్లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన, ప్రస్తుతం గుండాల మండలం అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హింది పండితులుగా విధులు నిర్వహిస్తున్న వంగ వీర రఘు, జనగాం జిల్లాకు చెందిన మరో ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ లోకుంట్ల రమేష్ లను ఎంపిడిఓ దేవేందర్ రావు ఎంఈఓ అగ్గి రాములు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీనియర్ జర్నలిస్ట్ బైరి విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూమా చిన్ననాటి మిత్రుడు వంగ వీర రఘు తోటి ఉపాధ్యాయులు లోకుంట్ల రమేష్ ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ఇలాగే మరిన్ని ఉత్తమ స్థానాలు అధిరోహించాలని ఆయన అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం సిద్ధులు, నందా దీపం వెంకటేష్, నాగు శ్రీధర్ రావు, మారుపాక రాజిరెడ్డి, ఏమల్ల అరుణ, ధర్మ మంజుల, ఆకుల శ్రీలత, చిలుకూరి రవీందర్ రెడ్డి, నవ్వ శ్రీధర్ రావు, గంగిశెట్టి శ్రీనివాస్, కోకల శ్రీనివాస్, బొంకూరి బాల నర్సయ్య, జన్నే బాలరాజు, సామిరెడ్డి, బంగారయ్య, తదితరులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు. అలాగే స్నేహ యూత్ అసోసియేషన్ 1987-88 ఎస్ఎస్సి సభ్యులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు

**● కమిటి ఆర్గనైజింగ్ చైర్మన్‌గా గుండు ముత్తయ్య గౌడ్**







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో గత 20 సంవత్సరాలుగా గ్రామ బొడ్రాయి సెంటర్ లో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి ఘనంగా పూజలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా 2025 సెప్టెంబరు19 శుక్రవారం రోజున నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న దుర్గామాత ఉత్సా కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుండు ముత్తయ్య గౌడ్ , గౌరవ అధ్యక్షులు బబ్బూరి సురేష్ గౌడ్ , ముద్దసాని ఉపేందర్ , నోముల నర్సింహ యాదవ్ , ముఖ్య సలహా దారులు గుండు మనీష్ గౌడ్ , గౌరవ సలహాదారులు కళ్లెం కృష్ణ గౌడ్ , శెట్టి గోపాల్ యాదవ్ , కోట ఆంజనేయులు , చందాదారుల కమిటి చైర్మన్ మరియు వైస్ చైర్మన్ గా రాసాల నర్సింహ యాదవ్ , జక్కుల చంద్రయ్య యాదవ్ , కమిటి అధ్యక్షులుగా బబ్బూరి సుమన్ గౌడ్ (దుమ్ము) , ప్రధాన కార్యదర్శి నీల ఆంజనేయులు గౌడ్ , కోశాధికారి గుండు రవి గౌడ్ , ఉపాధ్యాక్షులు కోట చంద్రశేఖర్ (సీఎం) , కళ్లెం సాగర్ గౌడ్ , కోల సందీప్ (బన్నీ) , చుక్కల రామారావు యాదవ్ , కోట లక్ష్మయ్య , సహాయ కార్యదర్శులు బబ్బూరి పెద్ద సుమన్ గౌడ్ , పబ్బాల చిన్న వంశరాజ్ , కంచన పల్లి రమేష్ గౌడ్ , కోట నరేష్ , కోట చిన్న స్వామి , ప్రచార కార్యదర్శిస్వర్గం శివ , బబ్బూరి దినేష్ గౌడ్ ,పబ్బాల సంజీవ వంశరాజ్ ,ఆర్గనైజింగ్ కమిటి సభ్యులుగా కోట ఉప్పలస్వామి , నోముల భాను యాదవ్ , బబ్బూరి మురళి గౌడ్ , కమిటి సభ్యుల నిధి సేకరణ (డబ్బుల సేకరణ) కమిటి చైర్మన్ గా మాటూరి శంకర్ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కంటి సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని , అందులో భాగంగా ఈ సంవత్సరం మమ్మల్ని ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని , నూతన ఉత్సవ కమిటీ సభ్యులు చురుగ్గా కార్యక్రమాల్లో పాల్గొంటూ , దుర్గామాతను ప్రతిష్టించి దసరా మరుసటి రోజు నిమజ్జనం అయ్యేంతవరకు ఉత్సవ కమిటీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇబ్బందులు లేకుండా చూసు కుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నూతన కమిటీని పూల దండలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధి పత్రికలు

**ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**









**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** ప్రజలకు ప్రభుత్వానికి వారది పత్రికలేనని, నిజాయితీగా నిర్భయంతో విలేకరులు పనిచేసి సమాజంలోని కుల్లు కుతంత్రాలను వెలికి తీయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆయన శుక్రవారం మోటకొండూరు మండల కేంద్రంలో నూతన మోటకొండూర్ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విలేకరులు చాలా దుర్భరమైన పరిస్థితుల్లో కాలం వెళ్ళదీస్తున్నారని, ప్రభుత్వం విలేకరుల సంక్షేమం కోసం పాటు పడుతుందని అన్నారు. మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రం వరకు జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కరించడంలో పార్టీలకతీతంగా కృషి చేయాలని అన్నారు. మోటకొండూర్ లో విలేకరులకు కేటాయించిన ప్లాట్ల సమస్య త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చామల మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు షేక్ ఉస్మాన్, ప్రదాన కార్యదర్శి గుర్రాల నాగరాజు, జాయింట్ సెక్రటరి సూదగాని నవీన్ గౌడ్, సహాయ కార్యదర్శులు కోల పరుషరాములు, పుల్లె నరేష్ యాదవ్, కోషాదికారి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గట్టికొప్పుల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన మెడికల్ షాపును ప్రారంభించిన కెహెచ్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొరిపిరాల గ్రామం మధిర ఎలుకబావికి చెందిన సామ బాలక్రిష్ణా రెడ్డి నూతనంగా సురక్షా మెడికల్ షాపును బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి మేడిపల్లిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)సర్పంచుల ఫోరం తాజామాజీ మండల అధ్యక్షులు లగ్గాని రమేష్ గౌడ్, బీఆరెస్ పార్టీ మండల నాయకులు గనగాని మల్లేష్ గౌడ్, ఆత్మకూరు మండల యూత్ అధ్యక్షులు ప్రతికంఠం శంతన్ రాజు, ఆత్మకూరు పట్టణ బీఆరెస్వి అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్, యాస మహేందర్ రెడ్డి, యాస శివా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# గత ప్రభుత్వం క్రీడాకారులను నిర్లక్ష్యం చేసింది

● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శ ● నియోజకవర్గానికి 10 కోట్లతో క్రీడా స్టేడియం మంజూరు ● దివ్యాంగులకు సదరన్ క్యాంప్ సౌకర్యం.అక్టోబర్ నుంచి స్థానికంగా అందుబాటు ● షాద్ నగర్‌లో క్రీడా అభివృద్ధికి శంకుస్థాపన త్వరలో మంత్రి శ్రీహరి, సుదర్శన్ రెడ్డి, జితేందర్ నేతల హాజరు ● 110 నియోజకవర్గాలలో మొదటిగా షాద్నగర్‌కు స్టేడియం నిధులు మంజూరు ● హర్షం వ్యక్తం చేస్తున్న షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** గత ప్రభుత్వం క్రీడాకారులను మరియు క్రీడా స్టేడియం నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో విమర్శించారు. షాద్నగర్ నియోజకవర్గంలో క్రీడా రంగానికి ప్రాధాన్యత కల్పిస్తూ 10 కోట్ల రూపాయల నిధులతో స్టేడియం మంజూరైనట్లు ఈ సందర్భంగా తెలిపారు. అతి త్వరలో క్రీడా శాఖ మంత్రి శ్రీహరి, చైర్మన్ సుదర్శన్ రెడ్డి, జితేందర్ రెడ్డితో కలిసి స్టేడియం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నో అడ్డంకులు అవరోధాలు ఎదురైనా నిర్మాణం కోసం భూమి కేటాయించడంలో కాంగ్రెస్ మండల నాయకుల పాత్ర అభినందనీయమని ప్రశంసించారు. తెలంగాణ సీఎం సహకారంతో ఈ నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ నేతల కృషి వల్లే ఈ సాధన సాకారమైందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, దివ్యాంగుల కోసం సదరన్ క్యాంప్ స్లాట్ బుకింగ్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు, అక్టోబర్ నుంచి స్థానికంగా సదరన్ క్యాంప్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే శంకర్ వెల్లడించారు. **ప్రజా పాలనతో సమన్యాయం:** ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు సమన్యాయం చేకూరుతుందని, ప్రభుత్వం అన్ని రంగాలలో ప్రజల ఎదుగుదలకు సహాయ సహకారాలు అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. 110 నియోజకవర్గాలలో మొట్టమొదటగా షాద్నగర్‌లో క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఇది ప్రాంత అభివృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా షాద్నగర్ నియోజకవర్గంలో క్రీడా సౌకర్యాలు మరియు దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు స్పష్టమవుతున్నాయి.

# సెయింట్ థెరిస్సా హైస్కూల్లో ఉత్తమ ఉపాధ్యాయులు

**- మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్, ఊడుగుల శ్రీకాంత్ గౌడ్**



**తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్లో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం వరంగల్ లోని నాని గార్డెన్స్ లో ట్రస్మా ఆధ్వర్యంలో కొనసాగించడం జరిగింది. తెలంగాణ





రిజిస్టర్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు నిర్వహించిన 2025 26 జిల్లా ప్రైవేట్ పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులకు గాను పురస్కారాలను అందజేయడం జరిగింది. సెయింట్ థెరిస్సా హై స్కూల్ నుండి ఉపాధ్యాయులు ఊడుగుల శ్రీకాంత్ గౌడ్, మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్, ఓ రమ్య,ఎన్ అశోక్, లావణ్య,రచన లకి ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ఇవ్వడం జరిగింది. ఈ ఉపాధ్యాయులకు పాఠశాల డైరెక్టర్ చల్లా మమత మరియు కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ చల్లా యాకూబ్ రెడ్డి ఇతర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఉపాధ్యాయులను పాఠశాల ఆవరణంలో సన్మానించడం జరిగింది.

# షాద్ నగర్‌లో పోలీసుల నాకాబంది

**ఏసిపి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు**

**సిఐ విజయకుమార్, రూరల్ సీఐ నర్సయ్య, డిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ సహా భారీ సిబ్బంది హాజరు: 23 కేసులు నమోదు**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** షాద్‌నగర్ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు ఏసీపీ షాద్‌నగర్ ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. ?పట్టణంలోని చేతన్‌పల్లి రైల్వే గేట్, లాడ్జిలు, రైల్వే స్టేషన్, బస్టాండ్ వంటి ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వివిధ నేరాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేశారు. ?డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 13 కాగా, ?ఎక్సైజ్ కేసులు 3,?గుట్కా కేసులు 3, ?బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కేసులు 4 నమోదైనట్లు పోలీసులు తెలిపారు. ??ఈ దాడులతో నేరాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ దాడుల్లో షాద్‌నగర్ రూరల్ సీఐ నర్సయ్య, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్, డీఐ వెంకటేశ్వర్లు, ఎస్ హెచ్ ఓ విజయ్ కుమార్, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ ఎస్సైలు సహా మొత్తం 50 మంది పోలీసులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల డైలీవేజ్ వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

**కార్మికులు అందరూ సమ్మెలో ఉంటే విద్యార్థులతో వంట వండిస్తున్నారు**

**ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి సమ్మె విరమింపజేసేలా చర్యలు తీసుకోవాలి**

**ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు**




**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 19:** ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు ఎస్ఎఫ్ఐ మరిపెడ/బంగ్లా మండల కన్వినింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల (బాలుర) ముందు వర్కర్లతో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది పనికి తగ్గ వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని చెప్పింది కానీ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పొట్టగొడుతుందని మండిపడ్డారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లు అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని సమ్మె చేస్తున్నారు వారికి ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతుగా ఉంటూ.. ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలల ముందు ధర్నాలు జరుగుతున్నాయి. వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మరియు ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగులని పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా ప్రతి ఒక్క వర్కర్ కి అందించాలని, ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి జీవో 64 ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశ్రమ పాఠశాల వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల వర్కర్లందరితో రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మరిపెడ,బంగ్లా మండల కన్వీనర్ పెద్దపులి బాసు నాయకులు స్వామి, రమేష్, జస్వంత్, ప్రణయ్, యాకుబ్, రాజేష్ మరియు వర్కర్లు పాల్గొన్నారు..

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 19:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం శుక్రవారం రోజున ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని 57 మంది లబ్ధిదారులకు 20,84,000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, గడ్డం బాల్రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ సర్పంచ్లు బెజ్జంకి నరేందర్ రెడ్డి,పంజాల శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, ఉప్పలంచి శ్రీకాంత్,సోమశివ పొట్ట శరత్,మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏవిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే వ్యక్తిత్వ వికాసం: ఎంఈఓ మనోహర్

**ఉత్కంఠ భరితంగా 69వ ఎస్ జి ఎఫ్ పోటీలు కొనసాగాయి**

**ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు గణ సత్కారం. ప్రశంస పత్రాలు, గోల్డ్ మెడల్స్ అందజేత**

**ఇండియన్ హైట్స్ చైర్మెన్ సేవలు స్ఫూర్తి దాయకం**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో విద్యార్థుల క్రీడా ప్రతిభ మరోసారి వెలుగుచూసింది. ఫరూక్‌నగర్ మండల పరిధిలోని 20 పాఠశాలలకు చెందిన 550 మంది విద్యార్థులు పాల్గొన్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి పోటీలు రెండు రోజుల పాటు పట్టణ కేంద్రంలో ఇండియన్ హైట్స్ పాఠశాలలో (సెప్టెంబర్ 18, 19) ఉత్కంఠభరితంగా జరిగి ఘనంగా ముగిశాయి. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో వంటి ఆటలలో 14 నుండి 17 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు పోటీ పడి తమ ప్రతిభను చాటారు. క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంఈఓ మనోహర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ హైట్స్ పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయినితో కలిసి విజేతలైన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ ...క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి పునాది. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఆటలలోనూ ముందుకు రావాలి. గ్రామీణ స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పోటీల నిర్వహణలో మౌలిక వసతులు కల్పించి సహకరించినందుకు పాఠశాల చైర్మన్ భువనేశ్వర్ ద్రాక్షాయినికి ఆయన ప్రత్యేకంగా అభినందించి ఘనసత్కారం చేశారు. క్రీడా రంగానికి సామాజిక బాధ్యతతో ముందుకు రావడం సమాజానికి ఆదర్శనీయమన్నారు. క్రీడలు కేవలం ఆటపాటలు కాదు, అవి ఓర్పు, క్రమశిక్షణ, జట్టుగా పని చేసే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయి. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా క్రీడలలోనూ మేటి కావడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రతి ఆటలో గెలుపు, ఓటమి సహజమే కానీ క్రీడాస్ఫూర్తి మాత్రం జీవితానికి పాఠమవుతుంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ హైట్స్ డైరెక్టర్స్... మహేష్, విశ్వేశ్వర్, జగదీశ్వర్ , (ఎస్ జి ఎఫ్) షాద్‌నగర్ జోన్ సెక్రటరీ వి. బాలయ్య, మాజీ జనరల్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు జగదీష్, లక్ష్మణ్, సంగీత, సుజాత, శ్రీలత, చంద్రశేఖర్, రవికుమార్, నర్మద, రాధిక , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**తొలి అక్షరం/గణపురం, సెప్టెంబర్ 19:** మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన మన భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి, తత్త్వవేత్త, రాజకీయ నాయకుడు, భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులకు మాత్రమే కాదు, దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. విద్య అనేది కేవలం పాఠశాలలోనే మాత్రమే కాదు, మన జీవన విధానంలోనూ, నైతిక విలువలలోనూ ప్రతిబింబించాలన్నారు. ఉపాధ్యాయులు దేశ నిర్మాణ శిల్పులని, ప్రతి విద్యార్థి జీవితాన్ని మలచే వారే ఉపాధ్యాయులని ఎమ్మెల్యే అన్నారు. వారు బలపడితేనే సమాజం బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా అవగాహన సదస్సు ఏర్పాటు


**- హాజరైన లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్**



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 19:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కం మండల విద్యాధికారి గవ్వ జ్యోతి సమక్షంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసి, విద్యార్థులకి అవగాహన కల్పించారు. విద్యార్థులు దసరా సెలవుల సందర్భంగా ఇంటికి వెళ్ళిన క్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలో విద్యుత్ అంతరాయం

**- సబ్ స్టేషన్ నందు మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** షాద్ నగర్ పట్టణంలోని కొన్ని కాలనీలలో, గ్రామాలలో 20.09.2025 (శనివారం) ఉదయం 11:00 నుండి 02:00 గంటల వరకు 220/132/33kV సబ్ స్టేషన్ నందు మరమ్మతుల కారణంగా షాద్ నగర్ లోని అన్ని కాలనీలలో, ఫారూక్ నగర్, నాగులపల్లీ, రాసమల్లగుడేము, సొలిపూర్, సాయిబాలాజీ టౌన్ షిప్ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున అందరు, వినియోగారులు సహకరించగలరు. ఏ ఈ, షాద్ నగర్ TGSPDCL తెలపారు.





విజ్ఞాన భారతి విద్యాలయం ఉత్తమ ఉపాధ్యాయులుగా

## మహమ్మద్ అంజాద్ పాషా, నవీన్

**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ కుమార్.**

తొలిఅక్షరం/పర్వతగిరి సెప్టెంబర్ 19: వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని విజ్ఞాన భారతి విద్యాలయం నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన మహమ్మద్ అంజాద్ పాష మరియు నవీన్ లను వరంగల్ డిస్ట్రిక్ట్ యునైటెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్( వదుప్స) వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ప్రైవేటు స్కూల్ తరఫున 2025 -26 గాను ఎంపిక చేయడం జరిగింది అందులో భాగంగా విజ్ఞాన భారతి విద్యాలయం, చింత నెక్కొండ నుండి ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన మమ్మద్ అంజాద్ పాషా మరియు నవీన్ లకు 2025-26 సంవత్సరానికి ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంస పత్రాలను, మెమంటోలను, శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి రజిత -సతీష్ కుమార్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## జిల్లా స్థాయికి ఎంపికైన ఆర్డీఎఫ్ విద్యార్థులు

**ఆర్డిఎఫ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ చేరాలు**





తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 19: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం లోని ఆర్ డి ఎఫ్ రెడ్లవాడ పాఠశాల నుండి 69 వ, ఎస్ జి ఎఫ్ ఐ లో బాయ్స్ కబడ్డీలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న ఆర్డిఎఫ్ , నెక్కొండ మండలం రెడ్ల వాడ గ్రామం లోని ఆర్డిఎఫ్ రెడ్లవాడ హై స్కూల్ నుండి అండర్ 17 బాలుర విభాగంలో ఈనెల 16 ,17 వ తేదీలలో చెన్నారావుపేట మండలం సిద్ధార్థ హై స్కూల్ లో జరిగిన 69వ, ఎస్ జి ఎఫ్ ఐ క్రీడలలో ఆర్ డి ఎఫ్ పాఠశాల నుండి వాలీబాల్ లో బి .అశోక్ పదవ తరగతి, కబడ్డీలో బీ. కార్తీక్ 9వ ,తరగతి, కో కో లో డి వర్షిత్ 9వ తరగతి విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సిహెచ్ చేరాలు గారు ఇన్చార్జులు రవి ,రాజు ,ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు ,పీఈటి నాగేశ్వర్ విద్యార్థులను అభినందనలు తెలిపారు.

## గాంధీనగర్ సెక్టార్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమం

**- లబ్ధిదారులకు పోషకార ప్రాముఖ్యతను వివరించిన : సెక్టర్ సూపర్వైజర్ నజీమా బేగం**



తొలి అక్షరం/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 19: మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో "సెప్టెంబర్ -17 నుండి అక్టోబర్-16" వరకు పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ రేఖల మమత ఆదేశానుసారం ,గాంధీనగర్ సెక్టార్ ,పాపోసులదిబ్బ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నాడు షెడ్యూల్ లో భాగంగా సెంటర్ పరిధిలోని లబ్ధిదారుల యొక్క తండ్రులు, సంరక్షకులతో ,అనుబంధ ఆహార తయారీ పై ,వంటకాల పోటీలు నిర్వహిఒచడం జరిగింది.అదేవిధంగా వివిధ రకాల పోహకాహార పదార్థాలను ,చిరుదాన్యాలను ప్రదర్శించి లబ్ధిదారులకు పోషకాహార ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం యొక్క లబ్ధిదారులు, తల్లిదండ్రులు, సంరక్షకులతో.. పోషకాహార ప్రతిజ్ఞ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ నజీమా బేగం మహమ్మద్, టీచర్స్ అరుణ, ధనలక్ష్మి, హెల్పర్ లక్ష్మీకాంతం, లబ్ధిదారు తదితరులు పాల్గొన్నారు

# కొందుర్గు దర్గాలో ఉర్సు ఉత్సవాలు

**● ఉర్సు ఉత్సవాలకు హాజరై ప్రార్థనలు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**● పాల్గొన్న కొందుర్గు బీఆర్ఎస్ నాయకులు**





తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19: షాద్ నగర్ నియోజకవర్గం లోని కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న దర్గాలో జరుగుతున్న ఉర్సు ఉత్సవాలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కొందుర్గు దర్గాలో జరుగుతున్న పవిత్రమైన ఉర్సు ఉత్సవాలలో పాల్గొనడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కొందుర్గు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్,కొందుర్గు మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,మహదేవ్ పూర్ మాజీ సర్పంచులు రాజా రామేశ్వర్ రెడ్డి,రామచేంద్రయ్య,జిల్లెడ్ మాజీ సర్పంచ్ బాబురావు, ఉమెంతలా మాజీ సర్పంచ్ నర్సిమ,పార్వతపూర్ వెంకటేష్,గంగనగూడ మాజీ సర్పంచ్ శేఖర్,మాజీ యంపిటిసి మనయ్య,నాయకులు లింగం గౌడ్,అలీమ్ భాయ్,నాగిళ్ళ వెంకట్ ఖాలం,రవీందర్ గౌడ్,చెన్నారెడ్డి,డప్పు శ్రీనివాస్,నర్సిములు గౌడ్, నర్సిములు,కృష్ణయ్య,మల్ రెడ్డి, హరీష్ రెడ్డి,రవి గౌడ్,యాదయ్య,వేణు యాదవ్,సందీప్,రాజు,శ్రీకాంత్ రెడ్డి,జావిద్,గణేష్,రవి, క్రిష్ణ,రామ్ రెడ్డి,శివకుమార్, చెంద్రయ్య,ప్రవీణ్,శ్రీశైలం,నగేష్ రాజు, పెర్మల్ రెడ్డి,డోరేటి రాజు, కిష్టయ్య,గుట్ట యాదగిరి, సత్తి, ఉప్పరి సత్తయ్య,ఆవుల శ్రీకాంత్ లతీవ్, ముస్లీమ్ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ స్థాపక దినోత్సవం

**- విద్యార్థులలోని సేవాభావం- ఉన్నత వ్యక్తిత్వము**





తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 19: షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం నా ఎన్ఎస్ఎస్ స్థాపక దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.కమల మాట్లాడుతూ 'మానవ సేవే మాధవ సేవ' అనే సనాతన ధర్మాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఉప ప్రధానాచార్యులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు సేవా ధర్మాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మరియు విద్యార్థులలోని ఈ సేవా భావము వలన ఉన్నత వ్యక్తిత్వము రూపొందించబడునని తెలిపారు.కామర్స్ అధ్యాపకులు డా.జయ కాగడ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహవంతులై దేశం కోసం పాటు పడాలన్నారు. చరిత్ర ధీరులు, ఉత్సాహవంతులైన వీరులనే గుర్తిస్తుందని చెప్పారు. సీనియర్ వాలంటీర్లు చాంద్ పాషా, రాహుల్ ఎన్ఎస్ఎస్ చరిత్ర, గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.రవి ప్రసాద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా.పి.శాంతి, ఐ.క్యూ.ఎ.సి. కోఆర్డినేటర్ డి.దేవయ్య, అధ్యాపకులు జి.విజయ జ్యోతి, డా.పి.సత్యనారాయణ, డా.నదీరా బేగం, డా.అనురాధ, యాదగిరి, కృష్ణవేణి, అరుణ, సుష్మిత, నాగలింగం, సందీప్, మురళిలతో పాటు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.చివరగా ఈ రోజు బతుకమ్మ సంబరాల సందర్భంగా షాద్ నగర్ పట్టణం పరిధిలో నిర్వహించిన బతుకమ్మ పోటీలలో కళాశాల విద్యార్థులు మొదటి బహుమతిగా కప్పును, రూ.3000లను సొంతం చేసుకున్నందుకు అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసిలు అందచేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**● (3,40,000)మూడు లక్షల నలబై వేయిల ఎల్.ఓ.సి.లు మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ● కొందుర్గు మండల బీఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా అందచేత**



తొలి అక్షరం/కొందర్గు, సెప్టెంబర్ 19: షాద్ నగర్ నియోజకవర్గం లోని కొందర్గు మండలం వెంకిర్యాల్ గ్రామానికి చెందిన చాకలి లక్ష్మి మరియు టేకులపల్లి గ్రామానికి చెందిన డి.జ్యోతిలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరైన సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను లబ్ధిదారుకు కొందుర్గు మండల స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.అదేవిదంగా దేవరకద్ర నియోజకవర్గం లోని మదనాపూర్ మండలానికి చెందిన ఏ. కురుమన్న కి 2,00,000,మరియు చిన్న చింతకుంట మండలానికి చెందిన కే. రాముల నాయక్ కి 1,10,000 ఎల్.ఓ.సి లు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కొందుర్గు బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్,కొందుర్గు మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,మహదేవ్ పూర్ మాజీ సర్పంచులు రాజా రామేశ్వర్ రెడ్డి,రామచేంద్రయ్య,జిల్లెడ్ మాజీ సర్పంచ్ బాబురావు,ఉమెంతలా మాజీ సర్పంచ్ నర్సిమ,పార్వతపూర్ వెంకటేష్,గంగనగూడ మాజీ సర్పంచ్ శేఖర్,మాజీ యంపిటిసి మనయ్య,నాయకులు లింగం గౌడ్,అలీమ్ భాయ్,నాగిళ్ళ వెంకట్ ఖాలం,రవీందర్ గౌడ్,చెన్నారెడ్డి,డప్పు శ్రీనివాస్,నర్సిములు గౌడ్, నర్సిములు,కృష్ణయ్య,మల్ రెడ్డి, హరీష్ రెడ్డి,రవి గౌడ్,యాదయ్య,వేణు యాదవ్,సందీప్,రాజు,శ్రీకాంత్ రెడ్డి,గణేష్,రవి,క్రిష్ణ,రామ్ రెడ్డి,శివకుమార్, చెంద్రయ్య,ప్రవీణ్, శ్రీశైలం,నగేష్ రాజు,పెర్మల్ రెడ్డి,డోరేటి రాజు,కిష్టయ్య,గుట్ట యాదగిరి,సత్తి, ఉప్పరి సత్తయ్య,ఆవుల శ్రీకాంత్ లతీవ్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ రిపోర్టర్ శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు..

**● జర్నలిస్ట్ కేపీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల అభినందనలు**



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19: షాద్ నగర్ రిపోర్టర్ గా శ్రీనివాస్ మీడియా రంగంలో ఉన్నతంగా రాణించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. స్థానిక స్టూడియో 18 రిపోర్టర్ శ్రీనివాస్ జన్మదినాన్నీ పురస్కరించుకొని క్యాంప్ కార్యాలయంలో జర్నలిస్ట్ కేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్, పలువురు జర్నలిస్టులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువైన పాత్రికేయ వృత్తిలో ఉన్న ప్రతి జర్నలిస్టు చిత్తశుద్ధితో పనిచేసి సమాజాన్ని ప్రగతి వైపు నడిపించాలని అన్నారు. జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ శ్రీనివాస్ జర్నలిస్టుగా భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తో పాటు స్థానిక జర్నలిస్టులు కస్తూరి రంగనాథ్, టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు రఘు, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, సీనియర్ పాత్రికేయులు సంజయ్ కుమార్, సరాపురమేష్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం, చౌదరి గూడెం మండల పార్టీ అధ్యక్షులు రాజు, నందిగామ అధ్యక్షులు జంగా నరసింహ యాదవ్, బాలరాజు గౌడ్, వీర్లపల్లి హుస్సేన్, చంద్రపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి హై స్కూల్ చంద్రుగొండలో ఉత్తమ ఉపాధ్యాయులు

**- పొట్లపల్లి సుమన్, సిహెచ్ రాజమౌళి, పద్మ మేడంలు**

**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్**











తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 19: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం వరంగల్ లోని నాని గార్డెన్స్ లో ట్రస్మా ఆధ్వర్యంలో కొనసాగించడం జరిగింది. తెలంగాణ రిజిస్టర్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు నిర్వహించిన 2025 -26 జిల్లా ప్రైవేట్ పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులకు గాను పురస్కారాలను అందజేయడం జరిగింది. క్రాంతి హై స్కూల్ నుండి ఉత్తమ ఉపాధ్యాయులు పొట్లపల్లి సుమన్, సిహెచ్ రాజమౌళి, పద్మ మేడం లకు సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత కంది గోపాల్ రెడ్డి, మరియు ట్రస్మ అధ్యక్షులు చల్లా నాగార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ఇవ్వడం జరిగింది. ఈ ఉపాధ్యాయులకు క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాగేశ్వర్ , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛం మేమంటో మరియు శాలువాతో పాఠశాల ఆవరణంలో సన్మానించడం జరిగింది.

# తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పేది బతుకమ్మ: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**

**బతుకమ్మ సంబరాలకు తరలివచ్చిన విద్యార్థినిలు**

**విజేతలకు నగదు ప్రోత్సహకం అందజేసిన ఎమ్మెల్యే**



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19: తెలంగాణ సంస్కృతిని ఘనంగా చాటి చెప్పేదే బతుకమ్మ పండుగ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక బుగ్గా రెడ్డి గార్డెన్ లో యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థినులు ఏర్పాటు చేసి తీసుకొచ్చిన బతుకమ్మలను ఎమ్మెల్యే తిలకించి వారిని అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... అంగరంగ వైభవంగా నిర్వహించే బతుకమ్మ సంబరాలలో చిన్న పెద్ద అందరూ కలిసి మెలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పండుగలు మన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని అందులో ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ ఎంతో ప్రత్యేకమన్నారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఈ సంబరాలు, ప్రకృతికి, జీవనానికి ఉన్న అనుబంధాన్ని చాటిచెబుతాయన్నారు.?బతుకమ్మ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని ఆయన అన్నారు. ఇది సామాజిక ఐక్యతను, ప్రకృతి పట్ల గౌరవాన్ని పెంచుతుందన్నారు. ఈ సంబరాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను సజీవంగా ఉంచుతున్నాయన్నారు. బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రజల జీవితంలో ఒక భాగం అనడంలో సందేహం లేదన్నారు.? ఈసారి బతుకమ్మ వేడుకల్లో యువత కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషమని, ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఇంత పెద్ద మొత్తంలో బతుకమ్మ సంబరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. **బతుకమ్మలకు బహుమతులు ప్రధానం**ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలకు పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గెలుపొందగా, రెండో బహుమతి విజేత జూనియర్ కాలేజ్, మూడో బహుమతి విజ్ఞాన్ డిగ్రీ కాలేజ్, నాలుగో బహుమతి బీ ఎ ఎం కళాశాలలు గెలుపొందాయి. గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బహుమతులతో పాటు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వర్షా, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నరేందర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రాజేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అందే శ్రీకాంత్, సాయి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు

**ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘన సత్కారం ప్రశంస పత్రాలు ప్రదానం**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి విద్యారంగ అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉపాధ్యాయులు సమాజ నిర్మాణ కర్తలు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గదర్శకులు. వారి సేవలను గుర్తించటం సమాజం యొక్క బాధ్యతన్నారు. ప్రశంస పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులు తమ సేవలను గుర్తించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, విద్యా రంగంలో మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, విద్యా విభాగాధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొని ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

# హిందీ నేర్చుకుంటే దేశమంతా తిరగచ్చు: హెచ్ఎం మహేశ్వర్




**తొలి అక్షరం/పాపన్నపేట, సెప్టెంబర్ 19:** హిందీ భాష నేర్చుకుంటే దేశంలో ఏ మూలకైనా వెళ్లొచ్చని పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ వెల్లడించారు. శుక్రవారం పాపన్నపేట హిందీ ఉపాధ్యాయులు నింగప్ప, రియాజ్ ఆధ్వర్యంలో హిందీ దివస్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఆటల , పాటల పోటీలతోపాటు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులు బహుమతులు అందజేశారు, ఈ సందర్భంగా మల్లంపేట గ్రామానికి చెందిన సాయినాథ్రావు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ఇందులో భాగంగా హిందీ ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజా గౌడ్, ప్రవీణ్ ,నాగరాజు, యాదయ్య వేణుగోపాల్ రెడ్డి, మోహన్ రావు, కృష్ణ కాంత్, నర్సింలు, శ్రీహరి , రవికాంత్, పిడి రమేష్, సుభాష్, విశ్వనాథ్, జాకీర, పద్మ లక్ష్మీ రజిత, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఆత్మగౌరవ సభకు బయలుదేరిన గిరి పుత్రులు





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** హైదరాబాద్ ఇందిరా పార్క్ లో శుక్రవారం నిర్వహించనున్న లంబాడీల ఆత్మగౌరవ సభకు షాద్నగర్ నియోజకవర్గానికి చెందిన గిరి పుత్రులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కేశంపేట మండలం అధ్యక్షులు నాయక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో నివాళులు షాద్ నగర్ నియోజకవర్గం నుండి బయలుదేరినారు అర్పించారు. ఎల్ హెచ్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్, మోతిలాల్ నాయక్, సోమ్లా నాయక్, జగన్ నాయక్, రవి నాయక్, వెంకటేష్ నాయక్, యాత్ విభాగం అధ్యక్షులు సంజీవ్ నాయక్, మున్సిపల్ అధ్యక్షుడు చంద్ర నాయక్, కొత్తూరు అధ్యక్షులు రాజు నాయక్, కొందుర్ అధ్యక్షులు గోపాల్ నాయక్ షాద్ నగర్ యూత్ విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ అయోధ్య శ్రీనివాస్, యాత్ విభగాం ప్రధాన కార్యదర్శి పరుశరామ్ నాయక్, ఉపాధ్యక్షులు రాజేష్ నాయక్, పవన్ నాయక్, వినోద్ నాయక్,వల్య నాయక్, సంతోష్ నాయక్. శంకర్ నాయక్, వెంకటేష్ నాయక్ నగేష్ నాయక్, వినోద్ నాయక్ సభకు తరలిన వారిలో ఉన్నారు.

# బీరప్ప కురుమ కుల సంక్షేమ సంఘం నర్సంపేట డివిజన్ వరంగల్ జిల్లా కురుమ కుల సంఘ అధ్యక్షులు కుండె క్రాంతి కుమార్ పెద్దకొర్పుల్

**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి నర్సంపేట డివిజన్లోని నెక్కొండ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు కుండె క్రాంతికుమార్ పెద్దకొర్పుల్,గౌరవ అధ్యక్షులు కడారి రామచంద్రు, ముదిగొండ, ఉపాధ్యక్షులు, అడిగే మల్లేష్ నాగారం. చీర కుమార్ దీక్షకుంట్ల. ప్రధాన కార్యదర్శి అటికే కుమార్ నాగారం. కోశాధికారి నరిగె కుమార స్వామి పెద్ద కొర్పోల్, సహాయ కార్యదర్శి గౌండ్ల రాజు సూరిపల్లి, కార్యవర్గ సభ్యులు మిరాల శ్రీను నాగారం, కోర కిషన్ ముదిగొండ, మేడి అశోక్ పెద్ద కొర్పోల్, అన్న అనిల్ కుమార్ పెద్దకొర్పుల్ నెక్కొండ మండలం నుండి డివిజన్ కు ముగ్గురు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. 1) అటికె కట్టయ్య నాగారం. 2) అమ్మ కిరణ్ కుమార్ పెద్దకోర్పోల్, 3) బుదుగొండ కుమారస్వామి పెద్దకోర్పోల్ బీరప్ప కురమ కుల సంఘ సంక్షేమ సంఘాన్ని ఎంపిక చేయడం జరిగింది.



# నేషనల్ హ్యూమన్ రైట్స్ మరియు సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

● దోమలగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎండీ.అంజద్ అలీ,డీటేక్టివ్ ఇన్స్పెక్టర్ సి చ్ సుధాకర్ రావు లకు ఘనంగా సన్మానం ● కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుక్క డానియల్, నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ చైర్మన్ కాసాల నాగరాజ్,జి.రమేష్,ఎం శివకుమార్





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** సమాజ శ్రేయస్సుకై తమ జీవితాలను పణంగా పెట్టే పోలీసులను గౌరవించుకోవడం సాధారణ పౌరులుగా మన విధి వారి నిజాయితీ నిబద్ధతలే కొలమానంగా వారి సేవలను గుర్తించి నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యంలో దోమలగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎండీ.అంజాద్ అలీ మరియు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సి చ్ సుధాకర్ రావు లను శుక్రవారం హైదరాబాద్ లోని దోమలగూడ పోలీస్ స్టేషన్లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుక్క డానియల్ ఆధ్వర్యంలో జరిగిన సన్మానంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ చైర్మన్ కాసాల నాగరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దోమలగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎండీ.అంజద్ అలీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎంత కఠినంగా ఉన్నా సమాజ శ్రేయస్సుకే అని పౌరులు గుర్తించాలని అన్నారు. నేరస్తుల విషయంలో కొన్నిసార్లు కఠినంగా ఉండాల్సిన అవసరం ఉంటుంది కాబట్టి పోలీసులను చూడగానే భయంతో కూడిన గౌరవం కనబడుతుంది. కానీ మేము కూడా మీలాగే సాధారణ మనుషులమేనని మేము ఈ కాకి డ్రెస్సులు వేసుకుందే మీకోసం సమాజంలో జరిగే అన్యాయాలను గుర్తించి శిక్షించడం అదేవిధంగా సాధారణ పౌరులకు భద్రత కల్పించడం మా విధి ఈ సందర్భంలో కొన్నిసార్లు దురుసుగా ప్రవర్తించవలసిన అవసరం వస్తుంది కాబట్టి ఇదంతా విధి నిర్వహణలో భాగం మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ చైర్మన్ కాసాల నాగరాజ్ మాట్లాడుతూ పోలీసులంటేనే సమాజంలో ఒక గౌరవప్రదమైన గుర్తింపు ఉంటుంది మనమంతా ఇంత స్వేచ్ఛగా తిరుగుతున్నామంటే ఎలాంటి భయం లేకుండా ఇంట్లో హాయిగా నిద్రపోతున్నామంటే దానికి కారణం మనల్ని 24 గంటలు కంటికి రెప్పలా కాపాడుతున్న పోలీసులు ఉన్నారని ధైర్యంతో పోలీసులు లేని సమాజాన్ని ఒక్కసారి ఊహించుకుంటే దేశం అల్లకల్లోలమై లా అండ్ ఆర్డర్ ప్రమాదంలో పడుతుందని అన్నారు.అందుకే పోలీసులకు ఎప్పటికీ సమాజంలో ప్రప్రథమైన గౌరవ మర్యాదలు ఉంటాయని కొనియాడారు ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ సుక్క డానియల్, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ జి.రమేష్, మరియు మెంబర్ ఎం.శివకుమార్, అలాగే మరియు పలువురు పోలీసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్ ఔదార్యం..!

**రూ. 2లక్షల నెలసరి వేతనాన్ని మహిళల ఉపాధి శిక్షణకు అందజేత**

**ఫెమినా మహిళ సేవామండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానాకు చెక్ అందజేసిన ఎమ్మెల్యే**

**ఎమ్మెల్యే శంకర్ నిర్ణయం పట్ల హర్షం**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబం తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫెమినా మహిళ సేవామండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానాకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ఒక నెల వేతనానికి సంబంధించి చెక్కు రూపకంగా మహిళల ఉపాధి శిక్షణ కోసం అందజేశారు. షాద్ నగర్ నియోజకవర్గం మహిళా మణులకు మరియు ఆడపిల్లలకు తమ జీవితంతో ఉపాధి పనులు నేర్చుకుని తద్వారా జీవితంలో ఆర్థికంగా రాణించడానికి సయ్యద్ సుల్తాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్నటువంటి ఉమెన్ ఓరియంటెడ్ ఇన్కమ్ జనరేట్ చేసుకునేందుకు కోర్సులకు ఉచితంగా నేర్చుకోవడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆలియా సుల్తానాకు రెండు లక్షల రూపాయల చెక్కును అందించడం జరిగిందనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సోమవారం రోజున ప్రారంభించబోతున్నారనీ మైనారిటీ మహిళలతో పాటు కుల మతాలకు కు అతీతంగా వయస్సు పరిమితి లేకుండా విద్యార్హత ప్రమాణాలు లేకుండా నేర్పించడానికి ముందుకొచ్చినటువంటి ఫెమినా మహిళా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానా, సబియా సుల్తానాకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. **ఎమ్మెల్యే గారిది గొప్ప మనసు** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఉపాధి శిక్షణ నిమిత్తం వారి వేతనం నుండి 2 లక్షల రూపాయలు వితరణ చేయడం ఎంతో గొప్ప విషయమని వారి గొప్ప మనసుకు మహిళలు పిల్ల కాలం గుర్తుంచుకుంటారని షాద్ నగర్ సెమినా బ్యూటీ పార్లర్ వివాహకురాలు ఆలియా సుల్తానా తెలిపారు. 300 మందికి బ్యూటిషన్ టైలరింగ్ మగ్గం వర్క్ నేర్పించి ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వయం ఉపాధి రంగాల్లో నిలదొక్కుకునే విధంగా ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆలియా సుల్తానా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# సామాజిక సేవకుడు మలిపెద్ది శ్రీనివాస్ గుప్తా

**షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులు కేపి, ఎల్ రమేష్ కుమార్**

**మల్లిపెద్ది శ్రీనివాస్ గుప్తను సన్మానించిన నవీన్**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** షాద్ నగర్ నియోజకవర్గంలో ఆర్యవైశ్య అధ్యక్షుడిగా సామాజిక సేవకుడిగా ప్రజాసేవ చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుని తెచ్చుకున్న ప్రముఖ వ్యాపారవేత్త మలిపెద్ది శ్రీనివాస్ గుప్తా ఇలాంటి పుట్టినరోజులు మనిని జరుపుకోవాలని సీనియర్ జర్నలిస్టు కేపీ, లక్కాకుల రమేష్ కుమార్ అదేవిధంగా వ్యాపార వేత్త నవీన్ తదితరులు ఆకాంక్షించారు. శ్రీనివాస్ గుప్తా వ్యాపార సంస్థలో ఆయనను పూలమాలలు శాలువాలతో పలువురు ఘనంగా సన్మానించారు. వ్యాపార పరంగానే కాకుండా సామాజిక పరంగా కూడా ఎన్నో సేవలు అందిస్తూ అదేవిధంగా ఆర్యవైశ్య సోదరుల సమాజసేవ కోసం కూడా కంకణ బద్ధులై శ్రీనివాస్ గుప్తా ఎనలేని సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా మిత్రులు కొనియాడారు.

# యూత్ ఫర్ సేవా వరంగల్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెక్కొండ నందు యూత్ ఫర్ సేవ వరంగల్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని నెక్కొండ పాఠశాలలో చదువుతున్న 25 మంది విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం పై ప్రత్యేకంగా చొరవ చూపిన గణిత ఉపాధ్యాయులు బండారు రమేష్ కి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు ఇట్టి కార్యక్రమానికి సహకరించిన యూత్ ఫర్ సేవా వరంగల్ చాప్టర్ వారికి కూడా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొ న్నారు.

# రేణుకకు రూ. 4 లక్షల ఆర్థిక సాయం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/ఫరూక్ నగర్, సెప్టెంబర్ 19:** షాద్ నగర్‌లోని ఫరూక్ నగర్ మండలం వెల్జర్ల తాండకు చెందిన రేణుక అనే మహిళకు మానవతా దృక్పథంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిఫార్సు మేరకు కంపెనీ నుండి సాయం అందజేశారు. వెల్చర్ల తాండకు చెందిన రేణుక అనే మహిళ భర్త మోహన్ నాయక్ ఇటీవల వ్యక్తిగత కారణాలవల్ల ఆత్మహత్యక్ పాల్పడ్డాడు. అయితే రేణుక కుటుంబం రోడ్డుపై పడింది. ఈ సందర్భంగా బాధితురాలు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆశ్రయించగా ఆయన హైదరాబాద్ సిలిండర్ కంపెనీ వర్గాలతో మాట్లాడారు. మానవతా దృక్పథంతో కంపెనీలో పనిచేసిన మోహన్ నాయక్ కు ఆర్థిక సహకారం అందించాలని ఎమ్మెల్యే సిఫార్సు చేయగా కంపెనీ వర్గాలు దీనికి అంగీకరించాయి. వెంటనే నాలుగు లక్షల రూపాయలు బాధితురాలు రేణుక కు అందజేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితురాలు రేణుకకు నాలుగు లక్షల రూపాయల చెక్కును గ్రామస్తుల నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. నందిగామ మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి తదితర స్థానిక నాయకులు ఉన్నారు.

# ఆర్టీసీ బస్సులను అదనంగా పెంచాలి

**అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య**



**తొలి అక్షరం/చిట్యాల సెప్టెంబర్ 18:** ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి జమ్మికుంట వరకు అదనంగా బస్సును పెంచాలని డిఎం ని కోరడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య జయశంకర్ జిల్లా ఆర్టిసి డిఎం ని కోరారు. చిట్యాల మండల కేంద్రం లో మల్లయ్య మాట్లాడుతూ నిర్వహించిన ఆర్టీసీ డిపో డిఎం దయాలింగ్ లో భాగంగా డిఎం గారి ఫోన్లో కోరడం జరిగిందని తెలిపారు . ఉన్న ఒక బస్సు టైం కు రాక ప్రజలు ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. వారి ఇబ్బందులను గుర్తించి డిఎం గారు రేగొండ వయా చల్లగరిగ చిట్యాల నుండి జమ్మికుంట వరకు పెంచాలని కోరడం జరిగిందని అన్నారు దానికి స్పందించి డిఎం గారు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# ఘనంగా హజ్రత్ సయ్యద్ షా అలి ఖాద్రి దర్గాహ్ గంధోత్సవం

## హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు, ప్రముఖులు..!



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 19:** షాద్ నియోజకవర్గం లోని కొందుర్గు మండల కేంద్రం లో ఈ రోజు శుక్రవారం నాడు ఎంతో భక్తిశ్రద్ధలతో దర్గాహ్ ఖాదిమ్ మహమ్మద్ నవాజ్ ఖాద్రి చిష్తీ ఆల్ రఫియా ఆధ్వర్యంలో హజ్రత్ సయ్యద్ షా అలి ఖాద్రి దర్గాహ్ గంధోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొందుర్గు మండలం అధ్యక్షులు కృష్ణా రెడ్డి, షాద్ నగర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాబర్ అలీఖాన్, సీనియర్ నాయకులు రఘు,సయ్యద్ సాధిఖ్ రఫీఖ్ పటేల్, ఎండీ. ఇబ్రహీం, యువనాయకులు ముబారక్ ఖాన్, జితేందర్ రెడ్డి, ఖదీర్,ఇసాఖ్ పాల్గొన్నారు ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి, సీనియర్ నాయకులు రఫీఖ్ అహ్మద్ పటేల్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు ప్రతీక గా ప్రాచీనమైన హజరత్ సయ్యద్ షా అలి ఖాద్రి దర్గా గందొత్సవం అనాదిగా భక్తుల మొక్కులు తీరుస్తూ ఆధ్యాత్మికతకు ప్రతికగా ఉంటున్న ఈ దర్గాను దర్శించిన భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి, మనశ్శాంతి లభిస్తుందని, ప్రతి దర్గా దర్శనంలో భక్తులలో మానవత్వం పెంచి, సత్యం ధర్మం న్యాయం వైపు నడిపిస్తుంది ఇది గంగా జామున తహజీబ్ కు నిదర్శనమని అన్నారు.షాద్ నగర్ MLA వీర్లపల్లి శంకర్ నియోజకవర్గం లోని దర్గాలకు అభివృద్ధి చేస్తున్నారన్నారు అదేవిధంగా కుందుర్గు లోని ఈ హజరత్ సయ్యద్ షా అలి ఖాద్రి దర్గాహ్ అభివృద్ధి కృషి చేస్తామన్నారు ఈ మధ్యకాలం లో ఐ లవ్ యు మొహమ్మద్ సల్లల్లాహుఅలైహివసల్లం అని మహమ్మద్ ప్రవక్త కు భక్తి పరంగా ఉచ్చరిస్తే కేసులు పెట్టడం అప్రజాస్వామిమ్యం అని ఘాటుగా స్పందించారు భారత రాజ్యాంగం కల్పించిన మత స్వాతంత్ర్యపు హక్కు అంటే ప్రజలు తమకు నచ్చిన మతాన్ని స్వేచ్ఛగా ఎంచుకోవడం, ఆచరించడం మరియు ప్రచారం చేయడం, అలాగే మతాన్ని మార్చుకోవడం కూడా ఇందులో భాగం. ఈ హక్కు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 25 నుండి 28 వరకు పొందుపరచబడింది మరియు పౌర క్రమం, ఆరోగ్యం, నైతికత ప్రకారం జీవించే హక్కు ప్రతి పౌరునికి ఉందని వారు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఖాదిమ్ అర్ఫాత్, జాబ్రీ, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున ప్రజలు భక్తులు హాజరయ్యారు.

# ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికను నిర్మూలిస్తాం



### మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుంది

### హైటెక్ సిటీలో ఇందిరా మహిళా శక్తి బజార్ సలహాలోనే హైదరాబాదులో మరిన్ని స్థలాలను మహిళా సంఘాలకు కేటాయిస్తాం

### సారస్ మేళా ప్రారంభోత్సవంలో

### మంత్రి సీతక్క



**తొలి అక్షరం/రంగారెడ్డి జిల్లా,సెప్టెంబర్ 19:** ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తాం, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రాంగణాన్ని ఆరంభించిన మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో కాత్యాయిని, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, వి హబ్ సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు.సాంప్రదాయ కళాకారులు ఘన స్వాగతం పలకగా, డప్పుల చప్పుళ్లతో మారుమోగిన ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర, పోరాటాలకు చెందిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి సీతక్క స్వయంగా స్టాల్స్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు.సరస్ మేళా ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ మంత్రి సీతక్క హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు, ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. ప్రతి మహిళను కోటీశ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు వెల్లడించారు.మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని, అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు. చిరు వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లో అడుగుపెడుతోందని, నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడుపుతోందని, ఆరు నెలల్లో రూ. 15.50 లక్షల ఆదాయం సంపాదించిందని పేర్కొన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టులు, పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటుందని అన్నారు.మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్ళగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి, మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంక్స్ రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, హైటెక్ సిటీ ప్రాంగణంలో విజయవంతమైన ఈ ప్రయత్నం తరహాలోనే హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, మహిళా సంఘాలకు లోన్లు సులభంగా అందజేస్తున్న పలువురు బ్యాంకర్లను సన్మానించారు.

# బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు ఏర్పాట్లను త్వరగా సిద్ధం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ఈనెల 21వ తేదీన వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలు-హాజరు కానున్న మంత్రులు



**తొలి అక్షరం/హన్మకొండ సెప్టెంబర్ 19:** బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్ల ను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారుల ను ఆదేశించారు.శుక్రవారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకల ఏర్పాట్ల, నిర్వహణపై మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన హనుమకొండలోని చారిత్రక దేవాలయమైన వేయి స్తంభాల ఆలయం వద్ద రాష్ట్రస్థాయి బతుకమ్మ ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయం తో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. విద్యుత్తు లైట్లు, సౌండ్ సిస్టం, తాగునీరు, పోలీస్ బందోబస్తు, పారిశుద్ధ్య నిర్వహణ, తదితర అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. ప్రారంభోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు పాల్గొన నున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమ కొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేటి యువత రేపటి యువతరానికి ఆదర్శం కావాలి: కల్వకుంట్ల కవిత

### యువత రాజకీయాల్లోకి రావాలి

**తొలి అక్షరం/హైదరాబాద్ సెప్టెంబర్ 19:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు పృథ్వీతేజ, సన్నీ యాదవ్, సుధీర్ గౌడ్ అనేకమంది యువ నాయకులు తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి కండువా కప్పి పార్టీలోని కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ జాగృతి స్టూడెంట్ వింగ్ అధ్యక్షునిగా పృథ్వీతేజ ను నియమించారు. తెలంగాణ జాగృతి స్టూడెంట్ వింగ్ రాష్ట్ర అధ్యక్షునిగా రాము యాదవ్ ను నియమించారు. ఈ సందర్భంగా రామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కవితక్క పోరాటం అందరికీ తెలుసునని అనుకున్నది సాధించేంత వరకు వెనకడుగు వేయబోరని తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణను సాధించడంలో కీలక పాత్ర పోషించిన కవితక్క 42 శాతం బీసీ బిల్లును ఆమోదించే వరకు ఎక్కడ తగ్గేదే లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎక్కడ నెరవేర్చడం లేదని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం కవితక్కతోనే సాధ్యమని కవితక్క ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిని ముందుకు తీసుక పోవడానికి వివిధ పార్టీల నుంచి నాయకులు కవితక్క ఆధ్వర్యంలో పని చేయడానికి ముందుకు వస్తున్నారని ఈ సందర్భంగా రామిడి వెంకట్ రెడ్డి అన్నారు.

## తొర్రూర్ పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్‌ల వద్ద

# లబ్ధిదారుల బతుకమ్మ ఆట

- డబల్ బెడ్‌రూమ్‌ల వద్ద బతుకమ్మ ఆట
- విజయదశమికి గృహప్రవేశాలు
- ఇళ్ల పంపిణీ చేయాలని సిపిఐ ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, మహమ్మద్ యాకూబ్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 19:** మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణం గోపాల గిరి క్రాస్ రోడ్ లో నిర్మించిన డబల్ బెడ్ రూములు అర్హులైన పేదలకు ఇవ్వాలని శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ల వద్ద అర్హులైన పేద మహిళలందరూ బతకమ్మ ఆట ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం) మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ యాకోబు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ లు సంయుక్తంగా మాట్లాడుతూ. గత నాలుగు నెలల నుంచి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుపోయి అర్హులైన పేదలకు ఇల్లు ఇవ్వాలని సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేసామన్నారు. ఆయన అధికారుల్లో స్పందన లేకపోవడంతో అర్హులైన పేద మహిళలు డబల్ బెడ్ రూమ్ ల వద్ద బతుకమ్మ పండుగను చేస్తూ, పాటలు పాడుతూ నిరసన తెలిపారు. ఈరోజు నుంచి తొమ్మిది రోజులు బతకమ్మ నిరసనలు తెలుపుతామని విజయదశమి దసరా పండుగ రోజు అర్హులైన పేదలతో గృహప్రవేశాలు చేస్తామని సిపిఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి యాకూబ్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ లు హెచ్చరించారు. గత ప్రభుత్వంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఈ ఇండ్లను ఆ ప్రభుత్వం ఇవ్వలేక, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన ఈ ప్రభుత్వం అయినా ప్రజల పక్షాన ఉంటుందని పేదలందరూ ఆశిస్తున్నారు అని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇచ్చిన మాటపై లబ్ధిదారులను ఎంపిక చేయాలని వారు కోరారు. లేనియెడల విజయదశమి సందర్భంగా లబ్ధిదారులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించి గృహప్రవేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీను, డొనక దరగయ్య, బొల్లం మమత, ధరావత్ యాకన్న, తిమ్మిటి రవి, ఎస్.కె అమీర్, కొమ్మనబోయిన యాకయ్య, డబల్ బెడ్ రూమ్ అర్హులైన పేద లు శ్రీలత, శోభ, ఎస్ కే సెమినా, వరలక్ష్మి, ఎండి అమీనా, అరుణ, నాగమణి, ధర్మయ్య, రేణుక, కరుణ శ్రీ, యకమ్మ, గద్దల మంజుల, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంతా కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సాధ్యం

### స్పీకర్ నోటీసులకు జవాబిస్తా

### నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్న

### ఎలాంటి పదవులు ఆశించలేదు, అడుక్కోలేదు

### స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొలి అక్షరం/హన్మకొండ సెప్టెంబర్ 19:**హనుమకొండ ఫిరాయింపు ఆరోపణల పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జారీ చేసిన నోటీసులకు త్వరలో సమాధానం ఇస్తానని ఆ తర్వాత భవిష్యత్తు కార్యా చరణ ఉంటుందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేల పిరాయింపుల గురించి బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శల పై శుక్రవారం హనుమకొండ లో మీడియా సమావేశం నిర్వహించారు. పదేళ్ల పాటు సాగిన బీఆర్ఎస్ పాలనలో 36 మంది ఎమ్మెల్యేలను తన పార్టీలో చేర్చుకొని అందు లో ఇద్దరికీ మంత్రి పదవులు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. అప్పుడు పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. నాడు ఆ పని చేయించ కుండా ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు ఫిరాయింపు ఎమ్మెల్యే లను ఎందుకు తప్పుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయా ల్లో విలువలను దిగజార్చి ఫామ్ హౌస్ లో విశ్రాంతి తీసుకుంటున్న టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఇతరుల పై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. తాను పదవుల కోసం ఎవరిని బతిమాలికోలేదు అన్నారు గతంలో తానేమి అడగక పోయినా కేసిఆర్ ఢిల్లీ నుంచి పిలిపించి డిప్యూటీ సీఎంగా చేశారని గుర్తు చేశారు. పార్టీ మారడం వ్యక్తి గతంగా తనకు ఇష్టం లేకపోయినా నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం తో కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఎన్ని వ్యక్తిగత దూషణలు వచ్చిన వారికి భయపడనని స్పష్టం చేశారు. తన రాజకీయ జీవితానికి స్టేషన్ఘన్పూర్ ప్రజలే కారణమని కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. గత 15 సంవత్సరాలుగా నియోజక వర్గానికి జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో అభివృద్ధి పనులకు వేగవంతం చేశానని పేర్కొన్నారు కేవలం 21 నెలల కాలంలోనే 1,025 కోట్ల కు పైగా నిధులు తెచ్చానని తద్వారా నీటి పారుదల, విద్యా, వైద్యం, విద్యుత్ రంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు దేవాదుల ప్రాజెక్టు పనుల ద్వారా నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి గోదావరి జలాలు అందించడమే లక్ష్యమని హామీ ఇచ్చారు ఈ అభివృద్ధి అంతా కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సాధ్యమందని కొనియాడారు.